ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 14-7-1639

గేదీల జీవితాలు

'స్పుట్నిక్‌మాన్' అన్న కేకతో త్రుళ్ళి పడిలేచివెళ్ళి టెలిగ్రాంనందుకుంది ఉమాదేవి. ఒక్కవరుగులో వెళ్ళి తల్లిని గట్టిగా కౌగలించుకుంది సంతోషంపట్ట లేక. అసలు సంగతి తెలియక తికమక పడుతున్న ఉమాదేవి తల్లి "ఏ మి టె! అసలునంగతి?" అంటూ కూతురినడిగింది. ఉమాదేవి ఒక్కసారి తల్లిముఖంలోకి చూస్తూ ప్రసాద్ బావ వస్తున్నాడమ్మా! రేప్రొద్దున. ఇదిగో టెలిగ్రాంవచ్చింది," అంటూ తల్లిని విడిచి ఒక్కవరుగులో తన గదిలోకివెళ్ళి పక్కమీద వాలిపోయింది. బల్ల మీద అందంగాఉన్న ప్రసాద్ ఫోటోను చేతులోకితీసికొంటూ "అయితే రేపు మీరు దయచేస్తున్నారన్న మాట." ప్రక్కమీద వెల్లకిలా పడుకొని ఫోటోను చేతుల్లోఉంచుకొని చిలిపిగా ప్రశ్నించింది. గబగబా పనులన్నీ ముగించుకొని రాత్రి తనగదిలోకెళ్ళి పక్కమీదవాలింది ఉమాదేవి. కిటికీలో నుండి నీలాకాశంమీద మినుకు మినుకు మని ప్రకాశిస్తున్న తారలను చూస్తూ ఉన్నది. హృదయంలో అనురాగభరిత మైనశాలశాలేవేవో ఉదయించసాగాయి. మనస్సంతా వింత వింత ఆలోచనలతో సతమతమైపోసాగింది.

తెల్లవారితే ప్రసాద్‌బావ వస్తాడు. ఎన్నాళ్ళనుండో హృదయంలో దాచుకున్న మూగభావాలనన్నింటిని ఒక్కసారి వెల్లడిచేసుకోవాలి. భూత, భవిష్యద్వర్తమాన విషయాలనన్నింటిని ఒక్కసారి చెప్పుకోవాలి. అసలు తనుపుట్టింది బావకోసమే.

ఆరోజు మామయ్య తమ్ము, ప్రసాద్ బావను ఒకేసారి ఇంటికి చేర్చిరమనపుడే ప్రసాద్ తనకు బావ అవుతాడనీ, బావ అని పిలవాలనీ, మామగారు పదే పదే నొక్కిచెప్పారు. అప్పటివరకు ప్రసాద్ అని పిలుస్తూఉండే తను దాన్ని మరచి పోయి బావ అని పిలిచే అలవాటు చేసుకుంది. చాలా రోజులవరకు బావ అనే రెండక్షరాలుకూడా ఒక పేరే అనుకుంది. కాని ఆరెండు అక్షరాలలోఉన్న మాధుర్యం ఎంతో విలువ కట్టలేక పోయింది తను కొన్నాళ్ళకి. స్కూలు పైనలు పాసయింతరువాత పైచదువులకు ప్రసాద్ బావను హైద్రాబాదుకు తినుకెళ్ళేరోజు తను పడిన అవేదన జీవితంలో ఏనాటికి మరువురానిది. కన్నీళ్ళతోనే వీడ్కోలిచ్చింది తన ప్రసాద్ బావకు. ఆరోజు ప్రసాద్ బావ ఎంతగా ఓదార్చాడోకూడా మరువలేదు తను.

హైద్రాబాదుకు వెళ్ళింతర్వాత చాలారోజులవరకు ప్రసాద్ బావ దగ్గర్నుండి ఉత్తరం రాలేదు. తన అందోళనకంతులేకపోయింది. ప్రతి రోజు ఉత్తరంకొరకు ఎన్నోకళ్ళతో ఎదురుచూసేది. ఒకరోజు అనుకోకుండానే ప్రసాద్ బావవగ్గర్నుండి ఉత్తరం రావే వచ్చింది. ఆరోజు తన హృదయం సంతోష శిఖరాలపై నాట్యంచేసింది. మనస్సుపానందడోలికలో ముంచిన ఆ ఉత్తరాన్ని లెక్కలేనన్నిమార్లు చదువుకుంది. హృదయంలో మధురమైన భావతరంగాలు విద్యుద్ప్రవాహలై శరీరమంతా ప్రవహించాయి. వెంటనే దానికి ప్రత్యుత్తరం ఎంతో అందంగా వ్రాసింది. ఉత్తరం మొదలెట్టేముందు 'ప్రియమైన ప్రసాద్ బావకు' అని వ్రాయడానికి తనకు చెప్పలేనంత సిగ్గువేసింది. కాని వ్రాస్తుంటే అదో విధమైన మధురానుభూతిని పొందగలిగింది. అది మొదలు ఎన్నో ఉత్తరాలు అతివేగంగా నడిచాయి కామిద్దరిమధ్య.

ప్రతి ఉత్తరంలోఎన్నో క్రొత్తక్రొత్త విషయాలగురించి వ్రాసేవాడు. కాలేజీలో జరిగే ప్రతి చిన్న సంఘటన ఎంతో విపులంగా వ్రాసేవాడు. ప్రతి ఉత్తరాన్ని ఎంతో శ్రద్ధగా చదివి సంతోషించేదితను. ఆ ఉత్తరాలన్నీ జీవితాన్ని మధురంగా మార్చివేస్తుంటే జీవితాన్ని మరింతగా ప్రేమించసాగింది.

హృదయంలో మధురభావాలను మిళితంచేసుకొన్న మపతలతో మనస్సంతా మత్తెక్కగా అలాగే నిద్రపోయింది ఉమాదేవి.

అలారం గణగణమనగానే ఒక్కసారి ఉలిక్కిపడిలేచింది గబగబా పనులన్నీ ముగించుకొని స్నానంచేసి గులాబీరంగు నిల్కుచీరమీద నీలంరంగు పేల్పెట్టు జాకెట్టుధరించి ఎంతో అందంగా ముస్తాబయింది

మనస్సంతా ఉత్సాహంతో ఊగిపోతుంది. ఇంకాస్పేపయితే బావ వస్తాడు. ఆయిదుసంవత్సరాల అనంతరం మళ్ళీ తనబావ తనకు దర్శనమివ్వడం. అనుకుంటుంగానే బయట "అత్తయ్యా!" అన్న పిలుపు వినపడి ఉమాదేవి ఆలోచనలకు అంతరాయం కలిగించింది. అంతులేని ఆనందంతో అడుగు ముందుకు వేసింది. కాని నిగ్గపుతుంది. ఎలా ముందుకువెళ్ళడం! ఎలా అయితేనేం మెల్లిగా వెళ్ళి తలుపు తెరిచింది. తనకెదురుగా నిలబడిఉన్న ప్రసాద్ ముఖంలోకి అయిదునిమిషాలదాకా అలాగేచూస్తూఉండిపోయింది. "ఎవరే ఉమా?" అన్న తల్లిపిలుపు ఉమాదేవి లీనతను భంగపరిచింది. జారిపోతున్న పమిటెను సరుకుంటూ గబాలున తల్లి దగ్గరికెళ్ళి బావవచ్చాడమ్మా అని చెప్పేసింది తెమ్మదిగా,

"ప్రసాద్! వచ్చావా! నాయన అబ్బ! ఎన్నాళ్ళతరువాతరా! నీ ముఖం చూడడం" ఆనందంతో అంటూ అహ్వానించింది ఉమ తల్లి.

ప్రసాద్ నవ్వుతూ లోపలికి అడుగు పెట్టాడు.

"అంతా కులాసాయేనా? బాబూ"

"అంతా కులాసాయే అత్తయ్యా?" అన్నాడు ప్రసాద్.

మధ్యాహ్నం భోజనంకాగానే పక్కవేసింది ఉమాదేవి. "వం! ఉమా! ఎలాఉన్నావ్? చాలా పెద్దదానివయిపోయావ్?" నవ్వుతూ అన్నాడు ప్రసాద్.

ఉమాదేవికి చెప్పలేనంతగా సిగ్గుముంచుకువచ్చింది. ఒకసారి ప్రసాద్ ముఖంలోకిచూసింది. ఉమాదేవి వదనం అరుణిమదాల్చింది. ఆనందంతో ఆదరాటుకంపించిపోయాయి. ఏమిచెప్పాలో తోచక వెంటనే లోపలికి పారిపోయింది.

సాయంత్రం కాఫీత్రాగి ప్రసాద్, ఉమ, వరిపొలాలవైపువెళ్ళి ఒక రాయిమీద కూర్చున్నారు, ప్రకృతి ప్రశాంతంగాఉంది. ఆకాశంమీద పక్షులు వలయాకారంలో తమ తమ గమ్యస్థానాల వైపు పరుగిడుతున్నాయి. దినకరుడు దినచర్య ముగించుకొని కొండలవాటున దాక్కుంటున్నాడు. ఆకాశమంతా ఎర్రటిరంగును పులుముకుంది. ఆకర్షణీయంగా హాయిగాఉండే నాతావరణంమలయమారుతాలుపిస్తూ మనస్సుకెంతో ఉల్లాసాన్ని కల్గిస్తున్నది. చాలాసేపు ఇద్దరిమధ్య నిశ్శబ్దం రాజ్యంచేసింది. చివరకు ప్రసాద్ మౌనాన్ని భేధిస్తూ "నాతో హైద్రాబాదుకువస్తావా ఉమా!" అన్నాడు ఉమాదేవి వదనంలోకిచూస్తూ.

అంతవరకు ప్రశాంతంగాఉన్న ఉమాదేవి హృదయవీణాతంత్రుల్ని మీటివేవో లోకాల్లో విహరించేట్టుచేశాయి ప్రసాద్ మాటలు.

"ఇంట్లో ఒప్పుకుంటే తప్పకుండా వస్తా బావా!" అంది ఉమాదేవి ప్రశాంతంగా కేలకేసిచూస్తూ.

"ఇంట్లో నేనడుగుతానుగా!" అన్నాడు ప్రసాద్.

"అయితే వస్తాను" అంది ఉమాదేవి.

"హైద్రాబాదు ఎలాఉంటుందో చూద్దువుగానిరా! అదీకాక అమ్మకూడా నిన్నొక సారి చూడాలనుకొంటున్నది. నాతోబాటు నిన్ను తీసుకరమ్మన్నది" అన్నాడు ప్రసాద్.

ఉమాదేవి అధరాలమీద ఒక చిరునవ్వు మెరిసింది. ఆతరువాత ఉమాదేవి ప్రసాద్‌తో ఎన్నోవిషయాలు మాటాడింది. కాని తన మాటలమీద ప్రసాద్ అంతగా ఆసక్తి చూపడంలేదనిమాత్రం గ్రహించగలిగింది ప్రతిమాటకు 'ఊ' కొడుతూనే గడివేశాడు. ఏదక్కడానికి సమాధానం మనస్సుకు తృప్తికరిగించేట్టులా ఇవ్వలేదు. దానితో ఉమాదేవి మనసు శాస్త బాధపడింది. అభిమానం దెబ్బతిన్నది. అయినా, తన ప్రసాద్ అలాంటివాడుకాదనిఅవిషయాన్నంతగా పట్టించుకోలేదు. చీకటిపడగానే ఇద్దరు లేచి ఇంటివైపు వెళ్ళిపోయారు.

వారంరోజులు గడిచిపోయాయి, ఈ వారంరోజుల్లో ప్రసాద్ ఉమలు కలిసి తాము చిన్నప్పుడు తిరిగినచోట్లన్నీ తిరిగి ఆ బాల్యస్మృతులన్నీ జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఎంతో సంతోషించారు. చిన్నప్పటి విషయాలన్నీ ప్రసాద్ మదిలో మెదలగానే ఏదోఒక విధమైన అనుభూతి పొందాడు. జీవితంలో ఎన్నటికీ మరపురాని రోజులవి ప్రసాద్ ఉమలకు.

ఆతరువాత ఉమాదేవిని తీసికొని హైద్రాబాదుకు వచ్చేశాడు. ప్రసాద్ ఇంట్లోఅందరు సంతోషించారు. బాలుగురోజుల్లో హైద్రాబాదంతా తిప్పి చూపించాడు. ఒకరోజు సాయంత్రం టాంక్‌బండ్‌మీద కూర్చున్నారిద్దరు ఎలాఉంది ఉమా? "హైద్రాబాదు?" అని ప్రశ్నించాడు ప్రసాద్ దూరంగా పరుగిడివస్తున్న కెరటాలవైపుచూస్తూ.

"బాగావేవుంది బావా! చూడదగ్గనిటేయే!" అంది ఉమాదేవి.

"అంతలోనే వెనకనుండి నమస్కారం ప్రసాద్?" అని వినవడగానే వెనకకు తిరిగి "ఓ! మాలతి నువ్వా! రా!కూర్చో!" అంటూ తను పక్కకు జరిగి కూర్చుంటూ పలకరించాడు ప్రసాద్.

"ఎం ప్రసాద్ ఎలాఉన్నావు? ఈమధ్య పదిహేనురోజులనుండికనుపించడంలేదే?" అని ప్రశ్నిస్తూ వచ్చి ప్రసాద్ ప్రక్కనే కూర్చుంది మాలతి.

"క్షమించు మాలతీ! ఈమధ్య నేను మా అత్తయ్యవాళ్ళింటికి వెళ్ళొచ్చాను. ఇదిగో గుర్తు. ఈమె మా అత్తయ్య

(మిగతా 4వ పేజీలో)

కృప

సధానిక

సంప్రదాయ సిద్ధమైన దుస్తులలో భోటియా యువతులు

దేశభక్తి-విశ్వజనీనత

దేశమంటే మనుషులోయ్

'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్' అని గురజాడ రాస్తే అందులో కొత్తేముంది అని నవ్విన్నారు గురజాడ కవి కావుకులు. కాని గురజాడకి పూర్వులు కవులు గాని, చరిత్రకారులు గాని దేశమంటే మట్టి మాత్రమే అనుకున్నారు గాని మనుషులు అనుకోని ఉండరు. పవిత్రభూమి, పావన గంగాజలాలు, హిమకిరీటాలు మాత్రమే దేశంగా, రాజులు మాత్రమే మనుషులుగా (పొరపాటు— విస్వంశ సంభూతులుగా) కనిపించారు పూర్వకవులకి. ఇక్కడ పూర్వకవులను నిందించడానికి కాదు గురజాడ 'దేశమంటే మనుషులనీ ఎందుకు గుర్తు చేయాల్సి వచ్చిందో అందుకు కారణాన్ను. మన జాతీయ గీతాలుగా చెప్పుకుంటున్న రెండు గీతాల్లోనూ మట్టినే స్తుతించారు.

'వంజాబు సింధు గుజరాతు మరాఠా' లుగా విడిపోయిన భారతభూమి, ఉజ్జ్వల జలధి తరంగాలు అయిన గంగా

పెండ్యాల వరవరరావు

జమునలు మాత్రమే దర్శించాడు గాని టాగూరు ఈ నేలని, ఈ నీళ్ళని ఆశీస్సులు శుభము కోరాడు గాని ప్రజల క్షేమం అందులో ఏమి కోరాడని. (ఆ గీతం మట్టుకే ఈ ఆక్షేపణ) అందుకే గురజాడ సమకాలీను డయిన టాగూరుకు గుర్తు చేయాల్సి వచ్చింది 'దేశమంటే మట్టి కాదోయి — దేశమంటే మనుషులోయ్' అని.

అలాగే బంకించంద్రుని 'వందే మాతరమ్ లోనూ' సుజలాలను, సుఫలాలను, పుల్లకు సుమిత ద్రుమ దళ శోభలను, శుభ్ర జ్యోత్స్నా పులకిత యామినులను మాత్రమే వర్ణించి మట్టినే గొప్పచేశాడు కాని మనుషులనుకాదు ద్రుమదళాలంత స్థానంకూడ మనిషికి దొరుకలేదు ఆయన జాతీయ గీతంలో. శుభ్రజ్యోత్స్నాపులకిత యామినులను చూశాడు కాని పులకిత యామినీ హృదయాలను చూడలేకపోయాడు ఆయన గీతంలో అందుకే గురజాడ అనాల్సి వచ్చింది "దేశమంటే మట్టికాదోయ్ — దేశమంటే మనుజులోయ్" అని.

ఒక సెంటిమెంట్‌ని ఆధారం చేసుకొని పవిత్రమైన వేల, పావన జలాలు అంటే జాతీయత, దేశభక్తి వస్తాయనే ననుకోను. అలా వచ్చేవే అయితే ఈ పంజాబీ సుజాలకోసం, ఈ ద్రవిడ నాదులకోసం ఇంత అలజడి ఎందుకు వచ్చేది.

గురజాడ ఆంధ్రదేశాన్నే కాదు. భారతదేశాన్ని కూడ ఎక్కడ గొప్ప చేయలేదు.

"లేదురా ఇటువంటి భూదేవి ఎందు,
లేదురా మనవంటి ధీరు లింకెందు"

అంటే అది ఒట్టి ఆత్మస్తుతి అయి ఊరుకుంటుంది భారతదేశాన్ని ప్రపంచ పటం నుంచే వేరుగా, ప్రత్యేకంగా, ఇంకెక్కడ ఇలాంటి భూదేవి లేదని గొప్పగా చూసినవాడు ఆంధ్రుడయితే, అతనికి ఆంధ్రదేశంగురించి రాయాల్సవచ్చినప్పుడు అవే మాటలువస్తాయి. వచ్చాయికూడ. ఆంధ్రదేశమంత గొప్పదేశం లేదని, శాతవాహనులు, ఇక్ష్వాకులు ప్రపంచాన్నంతా పరిపాలించారని రాసిన మహాకవులున్నారు. ప్రపంచ పటంలో చూసినపుడు భారతదేశానితో పోల్చి ఇతర దేశాలను కించపరుస్తున్నాము. అదే పటంలో మళ్ళీ ఆంధ్రదేశంతో పోల్చి తక్కిన రాష్ట్రాలను చులకన చేస్తున్నాము. ఈ సీమలు ఇంకెంత దగ్గరకు గీసుకుంటాము. 'సారె జహాంసే అచ్ఛా హిందుస్తాన్ హమారా' అని అఖండ భారతాన్ని ప్రపంచంలోకల్లా మంచిదని రాసిన కవే ఇవ్వాళ అది రెండు ముక్కలైతే

(మిగతా 8వ పేజీలో)

ఆగ్నేయాసియా దేశాలలో చైనా విధ్వంసక చర్యలు

ప్రశ్నోత్తరాలు

ప్రశ్న: కమ్యూనిస్టుచైనా తన పొరుగు దేశాలతో ఎలా వ్యవహరించింది? ఇది పాండుంగ్ సూత్రాలకు ఎంతవరకు అనుగుణంగా ఉన్నది?

సమాధానం: ఇటీవలనే 1968 ఫిబ్రవరి 7వ తేదీన థాయ్‌లాండ్ ఉపప్రధాన మంత్రి రక్షణశాఖామంత్రి అయినజనరల్ థానోమ్ కిట్టికచోరన్ థాయ్‌లాండ్‌లో కొండజాతి ప్రజలకు ప్రభుత్వ విద్రోహ చర్యలు జరపడానికి శిక్షణఇచ్చే నిమిత్తం చైనా ప్రభుత్వం తన ఏజంట్లను పంపిందని ఆరోపించడం జరిగింది.

అధికారంలోకి వచ్చిన కొద్దికాలం తరువాత చైనా 1950లో కొరియా వివాదంలో తల దూర్చింది. కొన్నివేల మంది చైనా సైనికులు కొరియా యుద్ధంలో పాల్గొన్నారు.

అటు తర్వాత చైనా దృష్టి టిబెటువైపు మళ్లింది. కంటబడిన టిబెట్టును క్షణంలో కబళించింది.

1954లో ఇండోచైనాపై జెనీవా సమావేశం జరుగుతున్న సమయంలోనే ఇండోచైనాలో మూడు రాష్ట్రాలలో విద్రోహ చర్యలు పెచ్చుమీరి పోవడానికి చైనా ఎన్నో విధాల ప్రయత్నించింది.

కొరియా, ఇండోచైనా, టిబెట్టు ఇండియా దేశాలపై వచ్చిన సైనిక దురాక్రమణ జరపడమేగాకుండా చైనాచరిత్ర పరిశీలిస్తే పొరుగుదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో ప్రత్యక్షంగా ప్రమేయం కల్పించుకొన్న సందర్భాలెన్నో కన్పిస్తాయి.

బర్మాలో 1966వ సంవత్సరపు ఎన్నికల సమయంలో బర్మా ఆంతరంగిక రాజకీయ వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకొన్నందుకు బర్మాప్రభుత్వం చైనా ప్రభుత్వానికి నిరసన తెలియచేసింది. బర్మాలో ఒకానొక రాజకీయ సంస్థకు చైనా అధికారులు ధనసహాయం, ఇతర విధమైన సహాయం అందచేశారని బర్మా ప్రభుత్వం ఆరోపించడం జరిగింది. బర్మా ప్రభుత్వం ఆనంస్థపేరుకూడా వెల్లడించింది. ఇంతేకాకుండా బర్మాలో అల్ప సంఖ్యాక వర్గాలను ముఖ్యంగా కచిన్లను రెచ్చగొట్టడానికి చైనా అనేకవిధాల ప్రయత్నించిందని కూడా బర్మాప్రభుత్వం పేర్కొన్నది

1958లో జపాన్ దేశపు ఎన్నికలలో కొన్ని "అభ్యుదయ" సంస్థలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందచేయడమే కాకుండా జపాన్‌లో తమ ఉద్దేశాలు నెరవేర్చుకోడానికి తమ ఆటలు కొనసాగించడానికి ప్రధాన ఆటకంగా కన్పించిన జపాన్ ప్రధానమంత్రి శ్రీ కిటిని గద్దెదించడానికి చైనాప్రతిపత్తి ఉద్యమం బయలు దేరదీసింది.

ఇండోనీషియా ఆంతరంగిక వ్యవహారాలలో చైనా ఎలా కల్పించుకున్నదో ముఖ్యంగా ఇండోనీషియాలోని చైనా వారి విషయంలో పెకింగ్ ప్రభుత్వం ఎలా ప్రమేయం పెట్టుకొన్నదో 1950—54 మధ్యజరిగిన అనేకసంఘటనల మూలంగా ప్రపంచానికి విదితమైంది. సానికంగా ఉన్న చైనావారిని రెచ్చగొట్టి వారు స్థానిక ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాలు ప్రారంభించడానికి ప్రోత్సహించడం ద్వారా కార్మికులలో అలజడి కలుగచేయడం ద్వారా ఇండోనీషియాలో అశాంతి రేకెత్తించి చైనా చంకలుకొట్టుకొన్నది.

పాకిస్తాన్ విషయంలో కూడా ఇంతకంటె భిన్నంగా ఏమీ జరగలేదు. ఇటీవల పాకిస్తాన్ చైనాదేశాలు పరస్పరం ప్రేమాభిమానాలు ఒలకబోసుకోవడం, పాకిస్తాన్ చైనాతో అక్రమంగా సరిహద్దు ఒడంబడిక చేసుకోవడం జరిగినా కొంచెం వెనక్కు తరచిచూస్తే అసలువిషయం అర్థమవుతుంది. ఎక్కడదాకానో ఎందుకు 1958 ఏప్రిల్ 2వ తేదీన అప్పటి పాకిస్తాన్ విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ జుల్ఫుల్లాఖాన్ పాకిస్తాన్ పార్లమెంటులో చైనాసైన్యాలు పాకిస్తాన్ సరిహద్దులను అతిక్రమించాయని ప్రకటించారు.

ఇక నేపాల్‌లో నేపాల్ సరిహద్దుపై దాడి చేసి సైనికులు అన్యాయంగా ఒక నేపాలీ ఆఫీసరునుచంపి కొంతమంది నేపాల్ సైనికులను పట్టుకొన్నారు. ఇంతేకాదు ఒకదశలో చైనా ఎవరెస్టు శిఖరం పూర్తిగా తనదేనన్నది అసందర్భంగా నేపాల్‌తోపేచీకిదిగింది ఈ వివాదం విషయంలో ఇంతవరకూ పరిష్కారమంటూ ఏదీ కుదిరినట్టులేదు. ఈవిధంగా చైనా తనకు అనుకూలంగాఉన్నపుడల్లా పాండుంగ్ సూత్రాలను తెక్కచెయ్యకుండా పొరుగు దేశాల వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకోవడం జరిగింది

ప్రశ్న: భారతదేశంతో సహా తన పొరుగుదేశాలు అన్నింటితోనూ శాంతియుతంగా సరిహద్దు సమస్య పరిష్కరించుకొనేందుకు అడుగా పడుతున్నట్టు బాటు కోడానికి చైనాతాను కొన్ని ఇతర దేశాలతో చేసుకొన్న సరిహద్దు ఒప్పందాలను నిదర్శనంగా చూపుకోవడం ఎంతవరకు సబబుగా ఉన్నది?

సమాధానం:....చైనా యిప్పటివరకు బర్మా, నేపాల్, అఫుటర్ మంగోలియా పాకిస్తాన్ దేశాలతో సరిహద్దుఒప్పందాలు చేసుకొన్నది ఈ ఒప్పందాలన్నీ కూడా 1969 తర్వాత చేసుకోవడం గమనించవలసిన విషయం. ఈ ఒప్పందాలు చేసుకొన్న తీరు, సరిగ్గా జరగాలని ఒప్పందాల తతంగం పూర్తిచేసిన సమయం అదీ గమనిస్తే పొరుగు దేశాలతో వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొందామనే పదుద్దేశంతోకాక, భారతదేశాన్ని ఏకాకి చ్యేయడానికే చైనా పన్నుగడ పన్నిందని అనుమానం రాకమానదు. 1959 సెప్టెంబరులో భారతదేశానికి చెందిన విస్తృత భూభాగాలపై హక్కు ప్రకటించిన సమయంలోనే చైనా ఇతర దేశాలతో సరిహద్దు ఒప్పందాల నిమిత్తం తీవ్ర ప్రయత్నం చేసింది అంటే ఇందులో ఏదో విశేషం లేకుండా ఉండదు.

చైనా చేసుకొన్న ఈ సరిహద్దు ఒప్పందాలకు సంబంధించి గమనించ వలసిన మరో విషయం ఏమంటే ఆయా దేశాలతో సరిహద్దు సమస్య పరిష్కారం నిమిత్తం శాంతిగా పంచ్రదిస్తూ1959—60 సంవత్సరం—అనగా భారతదేశంతో సరిహద్దు వివాదం తీవ్రరూపందాల్చేవరకు ఏదీ తేల్చకుండా పెట్టుకొని వచ్చింది. అటు తరువాత శీఘ్రంగా వీటివిషయమై పరిష్కారం సాధించడానికి హడావిడి పడది బర్మాతో సరిహద్దు ఒప్పందం నిమిత్తం మొదట 1956లో పంచ్రదింపులు ప్రారంభించింది. వాటుగు సంవత్సరాల దాకా ఎటూ తేల్చకుండా ఈ పంచ్రదింపులు కొనసాగిస్తూ వచ్చింది, చివరకు 1960 జనవరిలో ఇవి పరిసమాప్తమయ్యాయి. సరిగ్గా ఆ తర్వాత నాల్గునెలలకు చైనా భారతదేశానికి చెందిన విస్తృత భూభాగంపై తనకు హక్కుఉన్నదని బహిరంగంగా ప్రకటించడం జరిగింది. ఇక నేపాల్ విషయంలో సరిహద్దు సమస్య పరిష్కరించడానికి చైనా నేపాల్ సరిహద్దు వ్యవహారాల సంఘం 1960 ఆగస్టు 11వ తేదీన ఏర్పాటు చేయబడింది. 1961 అక్టోబరు 5వ తేదీన చైనా నేపాల్‌తో సరిహద్దు ఒప్పందం కుదుర్చుకొన్నది.

చైనా,పాకిస్తాన్ "సరిహద్దుఒప్పందం" విషయంలో కూడా సరిగ్గా ఇలాగే జరిగింది. పాకిస్తాన్ ప్రభుత్వం ఇందుకు సంబంధించి తమ మొట్టమొదటి వివరణ 1961 మార్చి 28వ తేదీన చైనాకు అందజేసింది. చైనా అధికారులు దాదాపు ఒక సంవత్సరం తర్వాత—1962 ఫిబ్రవరి మాసం ప్రారంభంలో దీనికి సమాధానం పంపారు. 1963 మే 3వ తేదీన సంప్రదింపులు జరపడానికి తాము అంగీకారానికి వచ్చామని ఉభయ ప్రభుత్వాలు ప్రకటించాయి

1962 డిసెంబరు 28వ తేదీన అనగా సరిగ్గా కాశ్మీరు, తత్సంబంధమైన ఇతర విషయాలపై భారత పాకిస్తాన్ ప్రతినిధులు చర్చలు ప్రారంభించిన తొలివాటి సాయంత్రం తమకు "సిద్ధాంత రీత్యా ఒప్పందం" కుదిరిందని చైనా పాకిస్తాన్ ప్రభుత్వాలు ఒక ప్రకటన చేశాయి. ఇకయీ ఒప్పందంపై పెకింగ్‌లో 1963 మార్చి 2వ తేదీన సంతకాలు జరిగాయి.

చైనావారి సరిహద్దు ఒప్పందాలు దురాక్రమణ బుద్ధితో కూడిన వారి పన్నాగంలో ఒక భాగం. భారతదేశాన్ని ఏకాకిగా చేసి బలహీన పరచడానికే చైనావారి ఈ పన్నాగమంతా. ఇలా ఇండియాను బలహీనపరచిన తర్వాత ఆసియాలోని చిన్న దేశాలపై అధికారం చెలాయించడం సులభమని చైనా భావించింది.

సూర్యుడు శాంతించే సంవత్సరం

ఎన్. పుష్కోవ్

సూర్యునిలో రేగే జ్వాలలు అప్పుడప్పుడు కొంచెం శాంతించుతూ వుంటాయి. అది యీసారి 1964 జనవరి 1వ తేదీనుండి 1965 డిసెంబరు 31వ తేదీవరకు వుంటుందని అంచనా వేయబడింది ఆ కాలంలో సూర్యుని ప్రతాపం తక్కువగా వుంటుంది. దాని ఫలితంగా భూమి ఉపరిభాగపు వాతావరణంమీద సూర్య ప్రభావం తక్కువగా వుంటుంది ఆ కాలంలో అయస్కాంతపు తుపానులు కాంతి ప్రదర్శనాలు అయినోస్ఫానిక్ కల్లోలాలు తక్కువగా ఉంటాయి.

సూర్యుడు కొంచెం శాంతించి వుండే ఆ కాలంలో, భూమిమీద, రోదసిలోను సూర్యప్రభావం ఎలాఉంటుందో తెలుసుకోడం కోసం, బోవియెట్ భూగోళ, ఖగోళ, శాస్త్రజ్ఞులు సన్నాహాలు చేస్తున్నారు వారు చేయబోయే పరిశోధనలలో. కాస్మిక్ కిరణాలు, శాంతి ప్రదర్శనం, అయస్కాంత రంగము. వాతావరణపు ఉపరిభాగంపై కలిగే రకరకాల ప్రభావాలు, ముఖ్యంగా అయినోస్ఫెరుడు మండలంపై కలిగే ప్రభావం మొదలైనవి వుంటాయి.

అదే సమయంలో సూర్యుని ఉపరిభాగంలో సంభవించే పరిణామాలనుకూడ పరిశీలించి నమోదు చేస్తారు. వాటిలో ముఖ్యంగా అత్యల్పకాలమే వుండే సూర్య జ్వాలలను గురించి పరిశోధిస్తారు, ఈ జ్వాలలు ఒక్కొక్కటి కొద్దినిమిషాల నుండి 1 1/2 గంటలసేపు మాత్రమే ఉంటాయి.

సూర్యుని నుండి తీవ్రమైన జ్వాలలు వెలువడినప్పుడు, అవి వెలువడిన కొద్దినిమిషాలకే అయినైజేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. అప్పుడు అయనో మండలం ఎక్కువ రేడియో కిరణాలను తీసుకుంటుంది. ఇది చాలా దూరంలో వున్న మన రేడియో ప్రసారాలకు కూడ అంతరాయం కల్గించవచ్చు. ఆ జ్వాలలనుండి వెలువడేఅల్ట్రావైలెట్ ఎక్సరేకిరణాలవల్లనే ఈ అంతరాయం కలుగుతుంది. ఈ జ్వాలలవల్ల సూర్యుని నుండి వెలువడే రేడియో కిరణాలు కూడా తీవ్రమవుతాయి. అప్పుడు మన రాడారు యంత్రాలు కూడ పాడవుతాయి.

ఈ తీవ్ర జ్వాలలు వెలువడిన 36 లేక 48 గంటల్లో సన్నని రజనులాంటిది భూమిమీదికి దిగుతుంది. అదే అయస్కాంత తుపానులను అయినోస్ఫెరిక్ కల్లోలను కలుగచేస్తుంది. ఈ తరుణ సన్నాహాలు చేస్తున్నారు.

ఎత్తునవుండే అయినోమండలంయొక్క ఉష్ణోగ్రతను ఎక్కువచేస్తుంది ఆ పరిస్థితిలో అయినైజేషను సాంద్రత తగ్గుతుంది. ఎందుకంటే వేడికి అరజను చెదిరిపోతుంది. దీనివలన తిరిగి మన రేడియో ప్రసారాలు బలహీన పడతాయి.

సూర్యునినుండి వెలువడే శక్తివూరితమైన ప్రోటానులు ఎలెక్ట్రానులు,భూమి యొక్క అయస్కాంతరంగంలో చిక్కుపడతాయి. అంటే అయస్కాంత కిరణాలు వాటిని అడ్డగిస్తాయి. అయినప్పటికీ వాటిలో కొన్ని అయస్కాంత కిరణాల సందులలోనుంచి దూరి చారిచేసుకుని, భూమిపై భాగపు వాతావరణంలో ప్రవేశిస్తాయి.

అయస్కాంతపు తుపాలు రేగినప్పుడు రోదసినుండి భూమికిచేరే కాస్మిక్ కిరణాల సాంద్రత తగ్గిపోతుంది.

సూర్యుడు కొంచెం శాంతించి వుంటాడనుకునే 1964—65 సంవత్సరాలలో పై విషయాలన్నిటిపై పరిశోధనలు జరుగుతాయి. వీటిలో ముఖ్యంగా ఆర్కిటిక్ అంటార్కిటిక్ ప్రాంతాలలో జాగాఎత్తున వుండే కేంద్రాలలో జరిగే పరిశోధనలు చాలాప్రాముఖ్యతను కలిగి వుంటాయి.

కృతిమ ఉపగ్రహాలద్వారా ఆ సమాచారమంతా మనకు అందుతుంది, దానివల్ల మన రేడియో ప్రసారాలకు ఎటువంటి తరంగాలను ఉపయోగించాలో విమాన ప్రయాణాలలో తీసుకోవలసిన జాగ్రత్తలేమిటో, రోదసియాత్రికుల కివ్వవలసిన రక్షణలేమిటో తెలుసుకోవచ్చు. ఆ కృత్రిమ ఉపగ్రహాలలో మనుష్యులను కూడ పంపడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు సన్నాహాలు చేస్తున్నారు.

నాగా ప్రాంతం అభివృద్ధి కృషి

నాగాలనే పదం వ్యుత్పత్తి ఏమిటో ఎవరికీతెలియదు. ఇండియా—బర్మా సరిహద్దులలో పట్కాయ్ పర్వతశ్రేణికి యిరువైపుక్కలా నివసిస్తూ, భిన్నభాషలు మాట్లాడే దాదాపు 16 ప్రధాన తెగలకు చెందిన యీ ప్రాంతం ప్రజలను అస్సామీలుబ్రిటిషు అధికారులూ, విదేశ ధర్మస్థల అధికారులూ కూడా) నాగాలని చాలాకాలంగా వ్యవహరిస్తూ వచ్చారు.

భారతదేశంలో దాదాపు అయిదారు లక్షలమంది నాగాలున్నారు. వారిలో చాలాభాగం అంటే దాదాపు 3—1/2 లక్షలమంది నాగాకొండలూ, ట్యూన్‌సాంగ్ ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలినవారు నేఫాలో తిరాప్ సరిహద్దు విభాగం (40 వేలమంది) లోనూ మణిపూర్ ఉత్తర ప్రాంతాలలోనూ (1.25 లక్షల మంది) నివసిస్తున్నారు.

1947 లో స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం. నాగా కొండల జిల్లా నమీపాన ప్రభుత్వ పాలనలేకుండా వున్న ప్రాంతాలను నేఫాలో కేర్చారు. మొదట్లో దానిని నాగాకొండ ప్రాంతమనీ, ఆ తరువాతట్యూన్‌సాంగ్ సరిహద్దు విభాగమనీ వ్యవహరించేవారు. కేంద్ర ప్రభుత్వం తరపున అస్సాం గవర్నర్ నేఫా పాలన బాధ్యత వహిస్తూ వచ్చారు. భారతరాజ్యాంగం ఆరవ షెడ్యూల్లులో నాగాకొండ జిల్లా పాలనకు ప్రత్యేక నిబంధనలున్నా ఆ జిల్

ఉన్నత హృదయుడి విషాదం

కమలాకాంత్ శర్మ

రేరాజు శాకకు నిగ్గువడి నిశాకన్నె నల్లని ముసుగు వేసుకొన్నది.

ఆనంతంలో అల్లుకుపోయిన చీకటి.... వేణు హృదయంలో అతిశయించే ఆవేదన. ఆరాటన. చేతిలో ఆరెంటికి కారణమైన ఉత్తరం—ఎదురుగా ఈజీ చైర్‌లో దీర్ఘాలోచనలో రజని....యిద్దరి మధ్య నీరవ నిస్తబ్దత విషాదంగా విలయతాండవం చేస్తోంది.

'ప్రసాదన్నయ్య పోయాడంటే శాకు నమ్మకం కలగడంలేదండీ" అతనిలీనతను భంగపరచింది రజని.

'కాని నిజంగానే మనల్ని వదిలి వెళ్ళిపోయాడు రజనీ!' అతని కనుకొలకుల్లో వెచ్చటి కన్నీరు నిలిచింది.

'ప్రసాదన్నయ్యకు భగవంతుడు చాల అన్యాయం చేశాడండీ. మంచి వాళ్ళ జీవితాలతో ఎప్పుడూ యిలాగే చెలగాటాలాడ్తాడు దేముడు!'

'ప్రసాదు లేదు....రజనీ....యిక నా ప్రసాద్ నాకు కనుపించరు' గద్గద స్వరంతోను, ఉద్వేగంతోనూ, మిత్రుని మరణపు తలపులతో పిచ్చిపిచ్చిగా అరచి కళ్ళు మూసుకున్నాడు....రజని భయపడ్డది. ఆమె హృదయాంతరాళంలో కూడ ఒక అశ్రీయమయిన, భ్రాతృసమాన డైన ప్రసాద్ ఆకస్మాద్మరణ వార్త, వేదనా జ్వాలకు ఆజ్యపోసింది.

ప్రసాద్ రెండు నెలల క్రితం నెలవు పెట్టి బెజవాడ వెళ్ళాడు.....ఎందుకో అక్కడున్నన్నాళ్ళూ ఏదో ఆలోచిస్తూ విచారంగా గడిపేవాడట అదే కొన్నాళ్ళకి ఏదో తెలియని జబ్బులోకి దింపిందట.- మూడురోజులక్రితం అకస్మాత్తుగా చనిపోయాడట....' అదీ ఉత్తరంలోని సారాంశం....

పున్నమి చంద్రుని అమృత కిరణ శాంతులు కిటికీ సందుల ద్వారా వేణు, రజనీలమీద పడుతున్నాయ్....దూరంగా విశ్వంలో ఒక తార శాంతివంతకగా ప్రకాశిస్తున్నది. బహుశః తన ప్రాణ మిత్రుడు ప్రసాదే అలా తారలా మారిపోయాడేమో. అంతటి వేదన లోనూ ఆ చల్లని దోష్యాన్నవాహిని శాకిడికి ప్రసాద్ తమతో గడిపిన గత జీవితపు తధ్యాయపు శాలూకు పుటలు తిరగవేయ నుపక్రమించాడు వేణు.

ప్రసాద్ రేడియో స్టేషన్ లో అనౌన్సరు. వేణు, ప్రసాద్, చిన్నప్పటి నుండీ ప్రాణస్నేహితులు. ఒక కంచంలో తినడమే కాక మంచంలో పడుకోకపోయినా చిన్నతనం నుండీ ఒకే క్లాసులో, ఒకే బెంచీమీద కూర్చున్నారు. యిద్దరూ హైదరాబాదులోనే యం. ఏ. పూర్తి చేసారు.

చిన్నప్పటినుండీ వేణుకు సంగీతంమీద ఎక్కువ యిష్టముండేది. సంగీతంమీద ఆసక్తి మూలంగా ఎంతో కష్టంమీద సితార్ వాద్యంలో ప్రావీణ్యాన్ని సంపాదించాడు. సితార్ వాద్యవిద్యాంసుడని పించుకొన్నాడు.

వారి యిరువురి అదృష్టమేమో కాని ప్రసాద్‌కు రేడియో స్టేషన్లో అనౌన్సరుగా ఉద్యోగం దొరికింది....ప్రయత్నం చేస్తే వేణుకూ ఉద్యోగం దొరక్కపోయేది కాదు. అదుకు తగ్గ డిగ్రీ ఉన్నది అతనిదగ్గర. కాని డిగ్రీలమీదా ఉద్యోగాలమీదా ఆసక్తిలేదు అతనికి.... యం ఏ; చదివాడంటే, మూలుగుతున్న మూటలు, పుస్తకాలుగా ఉండడమే కారణం.... పోతీకి చదువుకొన్నట్లయింది.... ఎలాగైతే తన జీవిత సర్వస్వాన్నీ కళామతల్లికి అంకితం చెయ్యాలి అదే తన జీవిత పరమావధి అనుకొన్నాడు వేణు.

దానికి తగ్గట్లే ఎన్నో గానసభల్లో పాల్గొన్నాడు తనకు వచ్చిన ప్రావీణ్యాన్నంతా కనబరచి, వేలకువేల సదస్సులను తన మృదు మధుర సంగీత స్రోతస్వినిలో వోలలాడించాడు .... అందుకుగాను వేణుకు గూడ అదే రేడియో స్టేషన్‌లో ఎన్నో ప్రోగ్రాములు లభించినై .... ప్రసాద్ కూడ కళాపిపాసుడే. కాని అతను దేన్లోనూ పూర్తిగా నిమగ్నుడు కాలేకపోయాడు. ఏవాయిద్యాన్నీ పట్టుదలతో అభ్యసించలేకపోయాడు.... దేన్లోనూ నిలకడ లేదు....కానీ తన ప్రాణమిత్రుడైన వేణును ఎన్నో రకాలుగా ప్రోత్సహించేవాడు.

వేణు అలా సితార్ తీగెలు మీటుతూ స్వరకంపనం చేస్తూంటే, ఎదురుగా కూర్చుని వయనాల్ని మూసుకొని, ఏవేవో ఊహాలోకాల్లో విహరిస్తూ, ఆనందడోలికల్లో ఊగిపోయేవాడు ప్రసాద్

తీరిక వేళల్లో ప్రసాద్‌కు డ్యూటీ లేనప్పుడు తనకేమీ ప్రోగ్రాములు లేనప్పుడు యిద్దరూ కలసి ట్యాంక్ బండ్ మీదికో పబ్లిక్ గార్డెన్స్‌లోకో వెళ్ళివచ్చేవారు.

ట్యాంక్ బండ్‌మీది సిమెంట్ బెంచీలమీద కూర్చుని, చల్లని వెన్నెల్లో, విద్యుత్ లైట్స్ కాంతిలో.ఆ హుస్సేన్ సాగర్ నీటిలో ప్రతిబింబించే ఆనందదాయకమైన సుందర దృశ్యాలను తనివితీరా చూచి ఆనందించేవారు. పబ్లిక్ గార్డెన్లో సురభిళతమైన గాలిలో ప్రకృతి రమణీయతను తనివితీరా ఆస్వాదిస్తూ ఎన్నో విషయాలు మాట్లాడుకొనేవారు

ఆ రోజు... బెజవాడ నుండి రజని వచ్చినప్పటి ముందురోజు వారిద్దరూ ట్యాంక్ బండ్ మీదికి షికారు వెళ్ళారు

మాటల్లో అనాలు పోసారి 'రేపు మనం స్టేషనుకు వెళ్ళాలిరా....బెజవాడ నుండి ఒకామె వస్తున్నారు. ఆమెను రిసీవ్ చేసుకోవాలి....!

'ఓయస్ మ్యార్లీ వెల్దాం....ఎవర్రా ఆమె!?'

ఆమె పేరు రజనిరా చక్కగా పాడుతుంది....సంగీత విదూషీమణి అనుకోరాదూ....పాపం! ఆమెకు మొన్నటి వరకూ ఒక ముసలి తండ్రి ఉండేవాడు. ఆయన తప్ప యింకెవ్వరూ ఆమెకు కావలసినవాళ్ళు లేరురా!....ఆయన కాస్తా నెలరోజుల క్రితం పోయాడు పాపం!.... బెజవాడలో మా యింటి ప్రక్కనే ఉంటారురా....ఎలాగో బాగా పాడడం వచ్చుగదా రేడియో ప్రోగ్రాము యిప్పిద్దామని... మా యింట్లో వాళ్ళు ఉత్తరం వ్రాశారు మొన్నటికే....సరే వంటండి చూద్దాం అని వ్రాశాను. మధ్యాహ్నం టెలిగ్రాం వచ్చింది బయలుదేరి వస్తున్నట్లు....రేపు సాయంత్రం మైసూరు వస్తుందామె....యిద్దరం వెళ్దాం....!

తప్పకుండా....ఆర్టిస్టు ఆర్టిస్టును ఇంట్రడ్యూస్ చేసినోళ్ళే ఎలాగోయ్!

యిలాగే యింకేవో, ఏవేవో మాట్లాడుకొన్నారు కాలాన్ని కలబించడానికి....

బెజవాడ బండి అనవాయితీ తప్పకుండా అందరిచేత తిట్టించుకొని మూడు గంటలు లేటుగా యీడ్చుకొంటూ వచ్చింది స్టేషన్లోకి....

పాతమనిషి ప్రసాద్ రజనిని గుర్తుపట్టాడు....క్రొత్త పూరు, క్రొత్త జనం.

కథానిక

అంతా అయోమయంగా కనుపించడంతో రజని బిక్కుబిక్కు మంటూ యిటూ అటూ చూస్తోంది....

'సమఁడోయ్ రజనీ గారూ!....యిటున్నామ్....రండి!'

ఆమె మనస్సు కుదుటబడ్డది....

'నమస్కారమండీ!' అన్నది ప్రసాద్ సుద్దేశించి.

'మీ టెలిగ్రాం అందింది లెండి.... వచ్చేసామ్....నన్నయితేఏరుగుదురుగానీ, మరి వీడు తెలియదుగా మీకు....వీడిదీ మన ఊరే....లంకలో లెండి....చిన్నప్పటి నుండీ స్నేహితులం....నామధేయం.... సారీ; పవిత్ర నామధేయం వేణు.... సితార్ విద్వాంసుడు....మీలాగే కళాపిపాసి....యిక మీ సంగతంటరా!..... ఎడ్వాన్స్‌గానే ఇంట్రడక్షన్ జరిగిపోయింది....నిన్నటే.

'నమస్కారమండీ....మీతో పరిచయం కలగడంతో నాకు చాల ఆనందంగా ఉంది....'

ప్రతి నమస్కారం చేసాడు వేణు.... ....చిరునవ్వుతో....అందరూ యింటికి వెళ్ళిపోయారు.

భారంరోజులు వడివడిగా గడిచిపోయినై ....స్టేషన్ డైరెక్టర్‌తో మాట్లాడి రజనికి ప్రోగ్రాము యిప్పించాడు ప్రసాద్ ....

ఆరోజు ఆదివారం....రాత్రి ఎనిమిది గంటలకు రజని, మధుర గాయని 'రజని'గా దేశంలోని స్రోతలందరికి పరిచయం చేయబడింది....రేడియోద్వారా....

ఆమె మృదుల మధుర స్వనం వేణును పరవశుణ్ణి చేసింది....'ఆమె సంగీత విదుషీమణిరా' అన్న ఆరోజు ప్రసాద్ మాటల్లో ఏమీ అతిశయోక్తి లేదనిపించింది వేణుకు....

ప్రోగ్రాము పూర్తి అయింది. దేశంలోని సంగీత ప్రియులందరినీ తన మృదు మధుర సరళితగాన రసమాధురిలో ఓలలాడించి రజని బయటకు వచ్చింది....

'అద్భుతంగా పాడారు సుమండీ!.... మొదటిసారైనా బ్రహ్మాండంగా ఉంది.... యింకా కటినుండి ఒకటే పొగుడ్తున్నాడు మావాడు మిమ్మల్ని' అన్నాడు ప్రసాద్.

'నాకు మాత్రం భలేభయం పుట్టిందనుకోండి....మొదటి సారికదూ....నాకు మటుకు పెద్ద అడ్వెంచర్ గానే తోచింది. విన్నది మీరు—నాకేం తెలుస్తుంది చెప్పండి!

'ఎత్తేస్!....నో ఎగ్జాజరేషన్ ....నిజంగా ....మీ కంఠంలో నాదప్రవాహాలు యిమిడి ఉన్నారు....చాలబాగా పాడారు. కంగ్రాచ్యులేషన్స్....అన్నాడూ వేణు చొరవ తీసుకొని....

'థ్యాంక్స్....వెళ్ళాంపదండ....అన్నది రజని వేణువైపు దరహాసంతో చూస్తూ....

'మరి....నాపాట విన్నారు.... బెగ పాగిదేశారుగానీ... మీ సితార్ మాత్రం ఒక్కసారి కూడా వాయించి వినిపించలేదుగదా!....ఎప్పుడు ఆ భాగ్యం కలుగజేస్తారో?!'

'వచ్చేవారం సంగీత సభ ఒకటి ఉన్నది రజనీ... అందులో ప్రోగ్రామునవేణూదే ... అప్పుడు చూద్దువుగానీ మా వాడి తడాఖా....కొన్ని ఓపిక అవసరం.... వీడంతే....ఊరించి వూరించిగానీ తన పాటను వినిపించడు....' అన్నాడు ప్రసాద్.

'అ అంత బాగా రాదు లెండి....ఊరికే ....వాడి కేం ఊసుపోక అలా అంటాడు. అంత వినాలనిఉంటేవిందురుగానిలెండి!.. మావాడి మాటలు విని పువ్విళ్ళూరి పవేవో బాగా వాయిస్తారనుకొని ఆశలు పెట్టుకొని నిరాశపడవద్దు చివరికి!....' అన్నాడు నవ్వుతూ వేణు....

ఓరేయ్! ఏం బుద్ధిరా నీది! నిజం చెప్పకా మొహమాటం పడ్డావ్.... వాడంటే రజనీ... చూడ్డువుగానిగా.... వారంరోజులు.

ఆరోజు రానే వచ్చింది....పబ్లిక్ హాలులో ప్రోగ్రాము అరేంజ్ చేయబడింది....సభంతా నానా విధజన సమ్మేళనంతో కిటకిట లాడుతోంది....అంతకు ముందు ఎన్నోసార్లు వినిఉన్నా, వేణు సితార్ నాదంలో ఏదో మధురిమ నూతనత్వం ఉండడంతో శ్రోతలందరూ, ఎప్పుడు ప్రారంభిస్తారా అని తహ తహలాడు తున్నారు.... ముందు నరుసలో ప్రసాద్, రజనీ కూర్చున్నారు. రజని అందరికన్నా ఎక్కువ ఆతురత కనబరుస్తోంది.

మొదట ప్రార్థనా గీతం పాడారు ....తెరతీసారు.... వేణును సుగంధ సుమమాలాలంకృతుణ్ణి చేసారు.

నిలికుండంరికీ నమస్కరించి, వేణు తన స్థానంలో వాయిద్యముందు ఆసీనుడైనాడు

వేణు సితార్ తీగెల్ని మీటాడు.... రజనీకి తన హృదయ తంత్రుల్ని మీటినట్లనిపించింది.

సభ "జైజవంతి" రాగాలా పాటతో ప్రారంభమయింది... రజని హృదయం పరవళ్ళు తొక్కింది.... అతను మీటిన ప్రతి మీటూ సదస్సులను మైమరపింపజేసింది.. "ఝులా" గీతా గానంలో తబ్లా సితార్ సృష్టించిన నాద ప్రపంచం గమక యమకాలు శ్రోతలను ముగులను చేసాయి.... రజని ఏవేవో వూహాల్లో కల్లో విహరించింది.... పహాడీ ధున మధ్య మధ్య తోడి రాగఛాయతో రక్తికట్టింది ఆమె మనస్సు: అతని సంగీత ఝురిలో లీనమైపోయింది పూర్తిగా....

సభ అయిపోయింది సలతణంగా.

నిజంగా ప్రసాద్ గారే చెప్పింది నిజమండీ....మీ మెలడీలో గారడీ చేసారు ....కంగ్రాట్స్....

'నాని కూడ యింకానిని కలుపుకో కంగ్రాట్స్....'

'వెరీమెనీ థ్యాంక్స్ టు బోత్ ఆఫ్ యూ!'

కొన్నాళ్ళు కులాసాగా గడిచిపోయినై ....రజని, వేణు, ప్రసాద్ ఉభయులకీ బహుసిన్నిహితమై పోయింది....

రోజులు గడచిన కొద్దీ రజనికి వేణుపై అవ్యాజమైన అనురాగం అతిశయించింది.... రజని సంగీత విదుషీమణి— వేణు....సితార్ విద్వాంసుడు.

యిద్దరూ కళామతల్లి కళాస్థావరాలు ....యిద్దరి హృదయాలూ మృదు మధుర లలిత లలిత సంగీత ఝురి నిలయాలు.

కళాకారుడు. కళాకారుని అభినందించడం సహజం....కళా హృదయం మరి ఒక కళా హృదయం వైపు మొగ్గడం కూడా సహజమే.... రజని వేణుని మనసార ప్రేమించింది.... వేణు కళామతల్లితో బాటు రజనికి కూడ మనస్ఫూర్తిగా తన హృదయాన్ని అర్పించేసాడు.

మరి కొన్ని రోజుల్ని కాలం వెనకకు తరిమింది....

ఒక రోజు ప్రసాద్ ఏదో పని మీద వారం రోజులు సెలవ మీద బెజవాడ వెళ్ళాడు....

అదే రోజు.... సాయంత్రం వేణు రజనీ. హుస్సేన్ సాగర్ కట్ట మీదికి షికారుకు వెళ్ళారు.

తమ ప్రోగ్రాముల గురించీ ఎన్నో యితర విషయాల గురించి ఎన్నెన్నో మాట్లాడుకొన్నారు.... బాగా రాత్రయింది.... చల్లని వెన్నెల....చిక్కని పిల్లి తెమ్మెర.... తెల్లని మేఘాల వెనుక ప్రకాశిస్తున్న పూర్ణచంద్రుడు.... శాంత సుందరమైన నిస్తబ్దత....

'రజనీ! .... నిన్ను ఒకటి అడుగుతా కోపపడవు కదా! ....నిశ్శబ్దతను భంగం చేస్తూ అన్నాడు వేణు—

'అంత కన్నానా.... అడగండీ.... అయ్యో! కోపం కూడా ఎందుకూ!? ....కిలకిలా నవ్వింది కిన్నెర లాగా రజని....

చంద్రుడు సిగ్గుపడి మేఘాల చాటున దాక్కున్నాడు....

'ఈ అమృత మూర్తికి, సంగీత సామ్రాజ్ఞి రజనికి శాశ్వతమైన నా జీవితాన్ని పారిజాతంలా పరిమళింప జేసుకోవాలనిపిస్తున్నది....ఏమంటావ్?! అన్నాడు రజని చేతిలో చేయికలుపుతూ

రజని మేను పులకించింది.... ఆమె హృదయం సంతోషంతో పొంగి పొరలింది....

నేను చాలా అదృష్టవంతురాల్ని వేణూ! అన్నది రజని దెంగుతో ఆనందభాష్పాల్ని తుడుచుకొంటు.

'మరి ఎప్పుడు ముహూర్తం? ....

'విద్వాంసులుగారి యిష్టం నాదేముంది? ఆమె నవ్వుకోకిల కూజితాన్ని మరపింప జేసింది....

'యింకో కోరిక!.

'తడవకు ఒక కోరిక మాత్రమే తీరుస్తుంది దేవత!

'మంచి భక్తులకు ఎన్నైనా తీర్చవచ్చు మరి నేను మాంచి భక్తుడి నేగా! ....

'ఏమిటో ఆ కోరిక!....

'ఈ ప్రశాంత వాతావరణంలో నీ మధురగళం నుండి త్యాగరాజ కృతి వినిపించాలి!

'భలే చక్కని కోరికే నే.!....

'పరవాలేదు గానీ .... రామనీ సమానమెవరూ.... రఘువంశోద్ధారకా.. పాడు....అదంటే నాకు చాల యిష్టం..

"నేను స్తుతించాల్సింది రామ్ జీ కాదుగా!...."

"పోనీ...." వేణు నీ సమానమెనరూ....అని మార్చి పాడుదూ....

"త్యాగరాజుల వారికి మహాపరాధం జరుగుతుంది...."

"అయితే గప్‌చిప్‌గా అదే పాడు అలస్యమవుతోంది కూడానూ — వెళ్ళిపోదాం!"

రజని త్యాగరాజ కృతి పాయిగా, మెల్లగా పాడింది....

వేణు అన్నాడు పూర్తి కాగానే.... "నీ పాట" వింటూంటే నా హృదయం ఘూర్ణిల్లుతోంది రజనీ!"

"నా హృదయం కూడ ఆనందంతో పరవళ్ళై పరవళ్ళు త్రొక్కుతోంది....

యింటికి బయలు దేరారిద్దరూ...

వారి హృదయాలు ప్రణయంతో నిండిన మధు పాత్రలు....

కొన్నాళ్ళకి పెద్దవాళ్ళతో సంప్రదించి ముహూర్తం పెట్టించారు....

వేణు రజనీల వివాహం జరిగిపోయింది....ప్రసాద్ చాల ఆనందించాడు.... ప్రణయ ప్రబోధితములైన వారిద్దరి హృదయాలూ ఒక చోట కూడినవి....వారిద్దరూ సరస్వర దేవాలు మరచి, ఒక ఆత్మయై ఒక హృదయమై నిర్వృతిలో లయించారు....

ప్రసాద్ అప్పుడప్పుడు కలుస్తున్నాడు ఆదంపతులతో....

తరువాత కొన్నాళ్ళకి ప్రసాద్ సెలవు పెట్టి బెజవాడ వెళ్ళిపోయాడు తరువాత....కొన్నాళ్ళకి ఈ వార .... ఏమిటో అంతా అగమ్య గోచరంగా ఉంది.....

గతంలోంచి తిరిగి వర్తమానంలోకి వచ్చి పడ్డాడు వేణు....

ఎదురుగా అలాగే రజని విచారంతో ఆలోచిస్తూ కూర్చుని ఉన్నదా....

"అన్నయ్య రూము కూడ ఖాళీ చెయ్యలేదు కదండీ .... సామాను అదీ వంపద్దూ...." నిస్తబ్దతను ఛేదించింది.... రజని !....

రేపు వెళ్ళవస్తాను రజనీ....అయినా మనిషి పోయిన తరువాత యింకా సామాను ఏమిస్లే....! అన్నాడు బాధగా....

ఆరాత్రంతా ఏవేవో ఆలోచనలతో బరువెక్కిన హృదయాలతో గడిపారు యిద్దరూ నిద్రలేకుండా....

మరునాడు వేణు ప్రసాద్ ఉంటున్న రూముకు వెళ్ళాడు....యింటి వాళ్ళకు అద్దె ఎంత యివ్వాలో లెక్కచూచి యిచ్చివేసాడు .... సామాను మాత్రం ఏమీలేదు....బ్రహ్మచారి గది మరి!....

సామాను సర్దుతూండగా.... ఒక డైరీ కనిపించింది వేణుకు.... యధాలాపంగా ఒక్కొక్క పేజీ తిరుగ వేసాడు వేణు.... ఆశ్చర్యం వేసింది.... వేణుకు....అందులో యిలా వ్రాసి ఉంది....

ఒకరోజు...."రజనిని" పెళ్ళి చేసికోవాలని ఉంది....ఆమాట అడిగితే ఏమనుకొంటుందో ఏమో!? ఉద్యోగం యిప్పించి, ఒక దారి చూపించినందుకు యిది ప్రతిఫలమా అనుకోదూ!"

మరి ఒక రోజు....ఎందుకో రజనీని చూస్తుంటే ఆమే నా జీవిత భాగస్వామిని ఐతే నా జీవితం వెన్నెల మయమవుతుందనిఅనిపిస్తోంది... కాని.... అడుగలేను....హే! భగవాన్!! నా మనస్సు అతి సున్నితంగా చేసావ్ గదుటయ్యా!"

యింకొక పేజీ...."మించిపోయింది.... యింకానయం తొందరపడి అడిగేశాను కాదు!....అయినా లోకంలో అందరూ అనుకొన్నవి కోరుకొన్నవి లభిస్తాయా? అదృష్టం కూడా ఉండాలి .. యిదరూ సంగీత కారులే .... వేణును పెళ్ళాడుతుంది రజని....మంచిదే....సంతోషం.... నా వేణుకోసరం ఈ మాత్రం త్యాగం చేయలేనూ!....

ఒహుళ వెళ్ళేముందు వ్రాశాడేమో....

"ఎదుటో నా మనసేం బాగోడం లేదు....రజనీ పెళ్ళి అయినప్పటి నుండీ నామనస్సులో ఉత్సాహం నశించింది.... ఎందుకో ఈ బాధ....మిత్రుడు అనందిస్తుంటే చూసి సంతోషించలేకుండా ఉన్నాను....యిక బాళ్ళా ముందు ఉండి తిరగలేను....వారికిది తెలిస్తే అనవసరంగా, వారి ప్రశాంతమైన ఆనందదాయక జీవితం కల్లోలితమవుతుంది ....రేపే వెళ్ళిపోవాలి....హే! భగవాన్! వేణు. రజనీల జీవితం సుఖప్రదం చేయి....వారకు శాంతి లేదు....నన్ను నీ దగ్గరకు రప్పించుకో!...."

శిలా ప్రతిమ ఐపోయాడు వేణు.... అదిరిపోయాడది చదివి.... రహస్యం.... రహస్యం.....అని తనలోనే తానను అనుకొన్నాడు .... బయట పెట్టకుండా అణగారుకొన్న కోర్కెల వర్ణనసాన మిదే, యిలాగే ఉంటుందని రూఢిగా తెలుసుకొనకలిగాడు వేణు.....

శిథిల జీవితాలు

(శివ పేజీ తరువాయి)

కూతురు ఉమ. "కులాసాగా వున్నావా మాలతీ" అని ప్రశ్నించాడు ప్రసాద్.

"కులాసాగానే వున్నా!" నవ్వుతూ అంది మాలతి

"అత్తయ్యవాళ్ళింట్లో నెలరోజులుండి వద్దామనుకున్నా మాలతి, కాని ఒక్కడ్ని ఏమీతోచలేదు కనీసం నీవైనా నాఉంటే బాగుండేదేమో!"

"అవున్లే అందుకే వెళ్ళేముందర కాస్తయినా నాతో అన్నారా?" అంది మాలతి.

"కాదు మాలతి! అనుకోకుండానే బయల్దేరా—అందుకే నీతో కలవలేకపోయా. నీవు మరోవిధంగా తలచవనే ఉద్దేశంతోనే అలా వెళ్ళిపోయా?"

వీళ్ళ సంభాషణవింటుంటే ఉమాదేవి మనస్సులో ఏదో తెలియని ఆవేదన ఉద్భవించ సాగింది ఇక వుండబట్టలేక "వెళ్దాం పదబావా!" అనేసింది

"అలాగే ఉమా! పద!" అంటూ లేచాడు ప్రసాద్.

"మర్చిపోయా ప్రసాద్! రేపు నా పుట్టినరోజు వస్తారు కదూ మీ మరదలును కూడా తీసుకురావాలి." అంది మాలతి.

తప్పకుండా వస్తా మాలతి! అని బయల్దేరాడు ప్రసాద్ ఉమతో.

"చాలా దూరం వరకు ఇద్దరూ మౌనంగానే నడిచారు "ఆ అమ్మాయి నాతో బాటే కాలేజీలో చదువుతోంది మా యిద్దరికి చాలా రోజుల నుండి పరిచయముంది. మొట్టమొదటి చూపులోనే ఆమె నన్ను ఆకర్షించింది ఆమె నిర్మలమైన మనస్సు, నిష్కల్మషమైన ఆమె వేషాలు నిర్వికారమైన ముఖకవళికలు. యివే ఆమెలోని ప్రత్యేకభావాలు ఈ భావాలే నన్ను మొదటి నుండి ఆకర్షించాయి, ఆమె యందు ఒక విధమైన ప్రేమాభిమానాలు కలగడానికి కారణం కూడా ఈ భావాలే,

"ఆమె పీకడాలు దావోవ్వార్పి చేస్తాయి. ఆమె మాటలు ఆకలిని మాన్పి వేస్తాయి. ఆమె నా జీవితంలో ప్రవేశించి నప్పటి నుండి నా జీవిత మేమారిపోయింది ఈ ప్రపంచంలో అన్నీ త్యజించగలను. కాని మాలతిని మాత్రం త్యజించలేను, నా జీవిత భాగస్వామినిగా మాలతి ఒక్కతే నాకు యోగ్యురాలని పిస్తోంది. ఉమా" అని ఆపేశాడు ప్రసాద్.

ఆ మాటలు వింటూన్న ఉమాదేవికి తలగిర్రున తిరిగిపోసాగింది. కళ్ళ ముందంతా శూన్యంగా కనుపించ సాగింది అలాగే నేలకొరిగి పోవున్న ఉమాదేవిని తన చేతుల్లో పట్టుకుని టాక్సీలో యింటికి తీసుకొచ్చాడు. ప్రసాద్.

రాత్రి భోజనం ముందర కూర్చుంది ఉమాదేవి కాస్త తినగానే అన్నం సయించలేదు. లేచి వెళ్ళి చేతులు కడుక్కుంది. పక్కమీద వాలింది. ఎంత ప్రయత్నించినా నిద్రరావడం లేదు. మనస్సంతా వికలమై పోయింది. అశలన్నీ ఎడుటాకులూ గాలిలో కొట్టుకుపోయాయి కలలన్నీ కల్లలయాయి. కోరికల దండ విడిపోయింది, ప్రపంచమంతా శూన్యమనిపించ సాగింది. ఎవరైతే తన ఆధార్య దైవమని ఆరాధించిందో, ఎవరైతే తన సర్వస్వమని నమ్ముకొని తన సర్వస్వాన్ని నివేదించుకుందో వారే తనకు కాకుండా పోయారు. ఇక జీవితంలో మిగిలిందేమీ లేదు. అంతా కోల్పోయింది. తన బ్రతుకు నిరర్థకం తన జీవితం నిరర్థకం. అంతులేని ఆలోచనలతో వికలమనస్కురాలై రాత్రంతా మనసారా ఏడ్చింది ఆ మరుసటి రోజే ఉమాదేవి యింటికి తిరిగి వచ్చేసింది

మాలతి పుట్టిన రోజు పండుగ ఎంతో ఉత్సాహంగా జరిగింది. వచ్చిన మిత్రులు బంధువులు, మాలతికి కరకాల ప్రెజెంటేషన్స్ ఇచ్చారు. "మీ మరదలును తీసుకు రాలేదేం?" అని ప్రశ్నించింది మాలతి ప్రసాద్‌ను.

"ఆమె వెళ్ళిపోయింది!" అని సమాధానమిచ్చాడు ప్రసాద్. మాలతి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ

మాలతి ప్రసాద్ చూపుల నుండి తప్పుకుంటూ "ప్రసాద్ ఈరోజు ఆయనతో పరిచయం చేస్తారా!" అంది

"ఎవరాయన?" అన్నాడు ప్రసాద్ చిరునవ్వుతో,

"ఆయనే ఏకాంతంగా ఉన్న నా జీవితంలోకి ప్రవేశించి శాశ్వతంగా నా హృదయంలో నిలిచిపోదేయోవారు" అంది మాలతి ఎరుపెక్కిన చెక్కిళ్ళతో.

"వారేం అర్థమవటం లేదు మాలతీ!" అన్నాడు ప్రసాద్.

నీ కర్థం చేయిస్తారా! అంటూ ప్రసాద్ చేయిపట్టుకొని సోఫాలో కూర్చుని ఏదో పుస్తకం చదువుతున్న వ్యక్తి దగ్గరకు తీసికెళ్ళింది.

అతడు మాలతి ప్రసాద్‌లను చూచి లేచి నిలబడ్డాడు, ఇతడు నాక్లాస్ మేటు ప్రసాద్ మంచి రచయిత ఉమామహేశ్వరరావు' అనే కలం పేరుతో ఎన్నో కథలు వీరి కలం నుండి వెలువడి చాలా మంది హృదయాల్లో స్థానమాక్రమించుకున్నవి" అని పరిచయం చేసింది మాలతి

"ఓ! గ్లాడ్‌టు మీట్ యు! మీలాటి గొప్ప రచయితల పరిచయం కల్గడం మా అదృష్టం అనుకోవాలి. నవ్వుతూ అన్నాడు ఆ వ్యక్తి.

"వీరే మా బావగారు పేరు వేణు నాన్నగారికి కాలోయే అల్లుడుగారు నిన్నే ఇక్కడికి వచ్చారు. బొంబాయిలో ఉన్న పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు." అని వేణును ప్రసాద్‌కు పరిచయం చేసింది మాలతి.

మాలతి అతని గురించి చెబుతుంటే ప్రసాద్ హృదయంలో అలజడి ప్రారంభమైంది తుఫానుచెలరేగింది. కళ్ళు చీకట్లు క్రమ్మివోయాయి. వణకుతున్న పెదవులతో ముందుకుసాగని చేతినిబలవంతంగా ముందుకుపోనిస్తూ" చాలా సంతోషం!" అని మాత్రం అనగలిగాడు. ఇక అక్కడ ఉండలేక బ్రద్దలైన హృదయంతో చెదిరిపోయిన మనస్సుతో ఇంటికి తిరిగి వచ్చేశాడు.

పక్కమీద వాలాడు సిగరెట్టు వెలిగించాడు. కాల్చాలి బుద్ధి కాలేదు. అవతల పారేశాడు. కిటికీ దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. బయటంతా చీకటి వ్యాపించి ఉంది. కాస్సేపటికి కిటికీలు మూసి వేశాడు. వచ్చి మంచం మీద పడుకున్నాడు. ఎవరైతే తన సాంగత్యాన్ని అభిలషించారో వారు తిరస్కరించాడు. ఎవరికోసమైతే తాను తన సర్వస్వాన్ని అర్పించుకొని తన జీవితంలోకి ఆహ్వానించాడో వారు నిరాకరించారు. ఛీ! పాడు జీవితం! ఒకరికోసం ఇంకొకరికి అన్యాయం! అన్యాయం! నిజంగా కానీ అన్యాయాన్ని భరించలేదు. వెంటనే

గారిది సార్ ...." నీళ్ళు ఏమిలాడు పోస్టుమాన్ డాక్టర్‌గారి వాలకంజూసి

"ఏమిటీ!" శ్యామ్ కళ్ళు పెద్దవి చేసి వెర్రిగా చూసాడు పోస్టుమాన్ వైపు

"అవును సార్. వాళ్ళ యింటి నంబరు 896 మీ యింటినంబరు 876 నంబరు స్పష్టంగా లేనందువలన యీ పొరపాటు జరిగింది సార్ ...." వాడు యింకా ఏదో చెప్పబోతున్నాడు .... కానీ. అవేవీ వినిపించుకోనే స్థితిలో లేడు శ్యామ్. తల తిరిగిపోతోంటే తడబడే అడుగులతో సోఫాల కడుగు బెట్టాడు

సోఫాలో ఒరిగి ఉంది సీత. ఆ వైపుకు నడవబోయాడు శ్యామ్. ఇంతలో టేబుల్ ప్రక్కగా రెపరెపలాడుతూ కన్పించిన కవరుకు కారణభూతమైన కవరు. ఇంకా ఏమూలో నిలిచి ఉన్న అనుమానాలకలం కలుక్కు

(మిగతా రేవ పేజీలో)

నీడ : స్త్రీనీడ

కమల

భ్యాంకుకు డిస్పెన్సరీకి వెళ్ళే వైమయిందనే తొందరలో వాడా విడిగా డైనింగ్ టేబుల్ పై వంటసామాగ్రి అమరుస్తున్న సీత, "సీతా!"అన్న కేకవిని అదరిపడి తలయెత్తి చూసింది.

ఒక చేతో గుమ్మం మరో చేతో యిన్‌లాండ్ కవరూ పట్టుకొని నిప్పులు చెరిగే కళ్ళతో చూస్తూ నిలబడి ఉన్నాడు శ్యామ్.

పెండ్లై నాలుగేళ్ళు కావస్తున్నా అతనికి అంతకోపం రావడం యింతకు ముందెప్పుడూ చూడలేదేమో అతని వైపొకసారి. అతని చేతిలో రెపరెపలాడ్తున్న కవరు వైపొకసారి మార్చి మార్చి చూస్తూ అయోమయంలో పడింది సీత.

"హుం...." భీత్కరిస్తూ కవరు ఆమె ముఖాన విసిరేసి విసురుగా వెళ్ళిపోయాడు శ్యామ్

ఆ అకారణ కోపానికి అర్థంతెలియని సీత అతను వెళ్ళినవైపే ఆశ్చర్యంగా చూస్తూ కాళ్ళు దగ్గరపడిన కవరు నందుకొంది....

"సీతా!

ఈ జన్మలో నీకు మళ్ళా ఉత్తరం వ్రాయగలనని అనుకోలేదు నేను. హఠాత్తుగా లేచిన అడ్డుగోడల మూలంగా దూరమైన మనం తిరిగి కలుసుకొంటామని కూడా ఊహించలేదు ఏనాడూ. కానీ విధి మరీ అంత క్రూరమైంది కాదేమో.... దురదృష్టవంతులకు కూడా అదృష్టయోగం పట్టవచ్చులా ఉంది ఒక్కొప్పుడు.

ఇది తెలిసినరోజు నా హృదయం సంతోషంతో ఎంత ఉక్కిరి బిక్కిరి అయిందనుకొన్నావ్? ఏమిటో నీకు అర్థం కావడం లేదుకదూ? అదే చెప్పబోతున్నా....నాకు ఆ వూరికి టాన్స్‌ఫరైంది. అందుకే ఈ ఆనందం! అర్థమైంది కదూ?

నిన్నుమరలాచూడగల్గుతున్నందుకు, విడిపోయిన మన ప్రేమ బంధాన్ని తిరిగి ముడివేసుకోగల అవకాశాన్ని కల్పించినందుకు భగవంతునికి నేను సర్వదా కృతజ్ఞుణ్ణి.

నిన్ను చూడాలనే ఆ కాంక్షతో రోజులు లెక్కిస్తున్న,

నీ చం